## కథ

పొద్దుగాల నించి ఇంట్ల బోళ్ళు బొచ్చెలు సర్దుతా వున్నరు.


అన్నమ్మ పదినిముషాల కోపాలి బైటకొచ్చి, అత్త మంచం దగ్గర ముక్కాలి పీట మీద కూసోని, "పట్నంల అంత గుండగాల్లు, మందులు బెట్టెటోల్లు మస్తుగుంటారట్నే పోరీ! నేను గిప్పుడే చెప త్తన్న వాల్లింటికి పోవద్దు... మనూరు గాదు మన ముచ్చట గాదు.. కూలి నాలి ఈన్నే దొర్కితే మా మంచిగ రోజులెల్లిపోవు. పెత్తరీకగ నాయినమ్మ ఇంట్లె వుంటె మేం గాపనో.. గీపనో.. చేసుకోని బతికేటోళ్ళము. పరాయి ఊల్లెకు పొట్ట చేతవట్కోని పోకపోతుంటిమి." అంతలో ఏదో గుర్తొచ్చినట్టు దబదబ లేచిపోయి రొట్టె పెంక తెచ్చి, గుంజ దగ్గరున్న బస్తాలో ఏసింది.

"పని చేతగాన్నాడు ఎవలని పెట్టమని పోతము? పొయ్యమని పోతము? మన ఇసిరె మనకాడుంటే రొట్టో అట్టో ఏది అలాగ్గుంటే గదే ఏస్కోని దినొచ్చు" అత్త ముఖంలోకి చూస్తూ ఇంకేం

ఆమె మాటలకు అడొస్తూ, "ఏ ఊరికి బోతున్రు?" అడిగింది బార్తమ్మ. చిరుగుల చీర గోచీకి చాల్తలేదు. చెవులు జారి ఖాళీ రంధ్రాలు కనబడుతున్నాయి. బొట్టకటే మొకంల పడమటి సూర్యుని లెక్క మసకబారుతున్నది. తల ఊగుతున్నది. దాన్ని నిలబెట్టాలని ప్రయత్నించినా కొద్ది గొంతు ఒణుకు ఎక్కువైతున్నది. "పట్నం. నీ కొడుకింక జీబు దెచ్చుడే... సమాను సర్దిన... సీసలల్ల చింతకాయ, మాడికాయ తొక్కు పెట్టిన. తనాబి తల్పులు పైలంగ దియ్యి. పిల్లొచ్చినాంటె మొత్తం కిందికి నూకుతుది. ఊల్లె పోరగాల్లను ఇంటి ముంగటకు రానియ్యకు. ఇర్వయి శేర్ల నూకలు కుండల బోసిపెట్టిన. ముసలోడు పైలం... కారట్లు తెచ్చిచ్చే సాయిబుతోని చెప్పి పోతం. పోస్టుల పైసలు ఏపిస్తడంట నీ కొడుకు పైసలు దొరుకుతే!"

కోడలు మాటలకు ఆవేదనగా చూసింది.

సూరీడు వెలుగులు లోకమంతా వేగంగా




మర్చిపోయా నోనని ఆలోచించింది.

"సామాను ఈడ పెట్టిపోదామంటే ఇద్దరు ముసిలోల్లేనాయే! కుండో ముంతో మేమున్న కాన్నే వుంటే మంచి గుంటది." పెద్ద పిల్ల జెడపట్టి దగ్గరికి గుంజుకోని జళ్ళేసుడు మొదలు పెట్టింది.

## తమ్మెర రాధిక

"రెండు తపుకులు, రెండు సర్వలు వుంచినీడ... గోలాలు పట్కపోలేము గదా! జర పైలంగా కడ్గు వాటిని నల్లాలొచ్చిన్నాడు" అంటూ అత్తకేసి చూసింది.

బార్తమ్మ ఎండిపోయిన లొట్టకండ్లు నీల్లు నిండిన గోలాలైనయి. బాయిల ఏసిన చేవ చప్పులెక్క దగ్గు అడ్డమొచ్చింది మాట్లాడబోయేతలికి.

"పిల్లగాళ్ళిద్దర్ని ఆడ ఎవలు చూస్తరో మేం బైటగ్గిన బోతే! గాడ మడుసులెట్టుంటరో నాకైతే మస్తు భయమైతాంది.. వాన బొందల మన్నువడ వానలుంటె పంటో పైరో ఏస్తే కూలన్న దొరుకు. పనులు లెవ్వాయె, పైసలు దొర్కవాయె. ఎన్నాల్లు అప్పులు దెచ్చి తింటం?"

పర్చుకుంటున్న వేళ అన్నమ్మ కుటుంబం సామానంతా సర్దేసుకుంది. అందరి గుండెల్లోనూ ఒకింత ఆవేదనా సిగ్గు... సర్దిన వాటిల్లోంచి బార్తమ్మకు కొంత తిండి సామాను వేరుగా తీసింది. ముసలయ్య దగ్గుతున్నాడు చింత కింద పండుకోని. తలాయింత అన్నం తిని మిగిలింది గిన్నెల సదిరి గూట్లె బెట్టి అత్తకు జాగర్తలు చెప్పింది. ముసలోడు మంచంలోంచే మన్వరాళ్లను ఏదో అడిగిండు... పైసలేమో!!

"ఉండేస్! పటస్ల బొచ్చెడు పైసల్దొరుకుతై... గప్పుడు నీకు దగ్గు మందు పట్కొస్త.. గందాన్క నువ్వా... అవ్వా గిన్నే వుండురి." మనవరాలు చెంబుతో నీల్లు బెట్టింది మంచం కింద. సంచీల గిన్నెన్ని అట్కులు ఏసి మొలకు తల్గించింది. జీబు ఇంటి ముంగల కొచ్చిందింతలకు.

"ఇంగ పోతానం. పైలంగుండ్రి... కారటీ పిస్త.. పైసల్దొరికితే పంప్త. గింతట్లకు వాల్లను వీల్లను బత్లాడు బాపు." కండ్ల నీల్లు పై

తువ్వాలతోని తుడుసుకుంట చెప్పిండు కొడుకు సత్తెం.

కొడుకు మాటలకు ముసలోల్లు మూగబోయి నిలబడ్డరు. వాల్ల బతుకులు ప్రశ్నార్థకాలై వాకిట్లో పిందిరికి వేల్లాడుతూనై.

లొల్లి లొల్లి జీబు నిండా వలస పక్షులే. మూటా ముల్లే-కష్టం కన్నీళ్ళూ, సర్దుకొని-సవాలక్ష బ్రతుకుల్లో ఇదో రకం అనుకుని, కన్న నలుసుల్ని కావిటేసుకుని, తమ కన్నవాళ్ళని ఊరికప్ప చెప్పి ముందు కురికింది జీబు.

బార్తమ్మ చూపు జీబుకు వేలాడుతూ మలుపు దాకా పోయి, మలుపులో ముల్ల చెట్టుకు తగిలి వెనక్కొచ్చింది. బార్తమ్మ గొంతులో దుఃఖం సుళ్లు తిరుగుతూ బైటకి రాలేక గించుకుంటోంది. వాళ్లొదిలిపోయిన ప్రతీ వస్తువూ మసకమసకగా కనపడుతోంది కన్నీళ్ల చాటున.

డెబ్బయి ఏళ్ల జీవితం బ్రతుకు పోరాటంలో మళ్లీ ఓనమాలు రాసుకోవుంటోంది. కరవుకు కరిగిపోయిన కొండదారాలను కూడదీసుకోవుంటోంది. ఇరవయి శేర్ల నూకలే ప్రస్తుతం వారి బ్రతుకుకు ప్రత్యామ్నాయమైంది.

ఊరంతా నిశ్శబ్దం మాటున, బూదిలో కుక్కలా పడుకొని వుంది. ఏ యింట్లోనూ గాలి సవ్వడి చెయ్యటం లేదు. మూసిన తలుపుల వెనుక చిక్కిపోయిన వెలుతురూ, గాలి దువారాలకు తాటాకులు లేచిపోయిన పందిరి గుంజలూ నీడ రాకా, తోడు లేకా మిగిలిపోయిన ముసలి ప్రాణాలూ ఉండిపోయినయి ఊళ్లో. దరిద్రం తాండవిస్తోంది. ఏ యింట్లోనూ మిగిలిపోయిన పెద్దలే!

"ముసలోళ్ళ రాజ్జెమైనాది" వెంకారెడ్డి రచ్చబండ దగ్గర చేరిన జనాల్ని చూస్తూ నవ్వాడు. అక్కడ చేరినవాళ్లంతా 60 పైనా 90 క్రిందా వున్నవాళ్లే. వెంకారెడ్డి ఆ వూరి మోతుబరి. ఊళ్లో ఎవరికే అవసరమొచ్చినా ఆదుకుంటాడు. ఆ తర్వాత వాళ్ల ఆపదని సొమ్ము చేసుకుంటాడు. పావలా బేడా కూడా పోనియ్యడు.

"నిజమే... ఉన్న మారాజులు మీరు. మాకు అంగిట్లోకి నాలుగు మెతుకులు పొయ్యే మార్గం లేదాయె.. మా ముసలోల్లని తీస్కపోయే ఎర్రొలెవలు రెడ్డయ్యా!"

ముసలయ్య నాల్రొజుల్లోనే చిక్కి సగమయ్యాడు. అతని మాటల్లోని నిజం అక్కడి వారి ముఖాల్ని నీడలా కప్పేసింది. గుడిసెల ముందు చింకి బట్టలేసుకుని అర్ధాకలి కడుపుల్లో గోలగోలగా గంతు లేసే పిల్లలు, కరవుకు పిచికల గుంపులాగా ఎగిసిపోయింది. ఇప్పుడు ఊళ్ళో తెల్లారు జామున చీపుళ్ల చప్పుళ్లు లేవు. కళ్లాపి వాసనలతో వీచే చల్లని గాలులు లేవు. ఎడ్ల మెడలలో మువ్వల శబ్దాలు లేవు. ఎండి మోళ్లయిన చెట్ల కరకరలు తప్ప.

"గెంజి కాసుకోవడానికి మనిసి కుండెడు నీల్లు పోయించు రెడ్డయ్యా!" నారయ్య మాటలకు వెంకారెడ్డి అందరి మొహాల్లోకీ చూశాడు. హఠాత్తుగా అతని పెదవుల మీద చిరునవ్వు దొర్లింది. ఆ ముసలోల్లకు వచ్చే డబ్బు అతని కళ్ల ముందు పెరపెరలాడుతుంటే, బోకా నీళ్లు వాడుకుని పైసలిచ్చే మహానుభావుల్లా అవుపడ్డారు.

000

"కల్లు బొట్టు లేక నాలిక పిడసై పోయింది."
"నిజవే నీకు కల్లుకు లేదు. నాకు మరీ ఘోరం, నెత్తికి సవురు లేక వారం. సూడెట్టుందో నెత్తి రెల్లు గడ్లెక్క."
"పోస్టొడొత్తేనే రేపట్నుంచి గంజి. వాల్లిచ్చిపోయిన డబ్బులు లెవ్వా, తిండి గింజలూ లెవ్వా."
వాళ్ల మాటలింటున్న ముసలయ్యకు, కొడుకూ, పిల్లలూ గుర్తొచ్చింద్రు. చిన్న పిల్లకు జరం, పట్నం పొయ్యే రోజు. అతని కంఠం ఒణుకుతున్నది ఆఖరిదాన్ని తల్సుకునే సరికి.

"రెడ్డెయ్యా, బోరింగేత్తే ఉన్నొక్క గుడ్డ పేగు నల్సుకుంటం. రెండ్రోజులకోపారి ఏత్తే సాలు. నువ్వేపని పెప్తే ఆ పని సేత్తాం."

వాళ్ల మాటలు చెవుల్లో అమృతం పోసినయి. కూర్చొన్న ముసలోల్లు మాట్లాడుకుంటున్నారు. పిల్లలు దగ్గర లేకపోయేసరికి వాళ్ల అవసరాలెన్నో అణిగిపోయినయి.

"కల్లు బొట్టు లేక నాలిక పిడసై పోయింది."

"నిజవే నీకు కల్లుకు లేదు. నాకు మరీ ఘోరం, నెత్తికి సవురు లేక వారం. సూడెట్టుందో నెత్తి రెల్లు గడ్లెక్క."

"పోస్టొడొత్తేనే రేపట్నుంచి గంజి. వాల్లిచ్చిపోయిన డబ్బులు లెవ్వా, తిండి గింజలూ లెవ్వా."

వాళ్ల మాటలింటున్న ముసలయ్యకు, కొడుకూ, పిల్లలూ గుర్తొచ్చింద్రు. చిన్న పిల్లకు జరం, పట్నం పొయ్యే రోజు. అతని కంఠం ఒణుకుతున్నది ఆఖరిదాన్ని తల్సుకునే సరికి.

"సరింగ శారిసీల మందం పైసలున్నయి వాని కాడ. తిండి గింజలకు సుత అప్పు చేసి పట్కపోయె. ఇద్దరాడి బిల్లలూ, పెండ్లాం.. ప్చ్! చిన్నపిల్ల చిత్రాంగి "ఒగ్గు కత ఎంత మంచిగ చెప్తరే నారాయణా!" నారాయన కండ్లల్లకు సంబరంగా చూసిండు ముసలయ్య.

"బీళ్లకుంట నారాయణా.. వున్నవా?" గుంపులోకి చూస్తూ అరుచుకుంటూ పోస్ట్‌మాన్ సైదులు వీళ్లన్న చెట్టు కిందికి వచ్చి, సైకిల్ మీంచి ఒక్క గెంతు గెంతి కిందికి దిగి కట్ట లోంచి కార్డు తీశాడు. బ్రతికుండి కదలలేని కాళ్లకు, ప్రాణం లేని ఊతకర్ర దారి చూపుతుంటే లేచిండు నారాయణ.

"పైసలు పంపుతున్నడంట నీ కొడుకు, మన రెడ్డిసాబ్ పేరు మీద, మూడు వందలు. దాంట్లో నా బాకీ సుత చుప్త చెయ్యాలె. యాదున్నదా పదేను రూపాలు?" అక్కడే వున్న రెడ్డిని చూస్తూ చెప్పిండు సైదులు, నారాయణకు.

నారాయణ కండ్లల్లో మెరుపులు! వాడి గుండెల్లోని ఆనందపు ఉరుములతో నిండు రోహిణిలో నారాయణకు కాలం అయ్యింది. కండ్లలో కన్నీళ్లతో వర్షిస్తున్నాడు. ఎన్నాళ్లయింది మూడ్వందలు కండ్ల జూసి! ముసిల్డి ఆ నోట్లు తడిమి తడిమీ ఖర్చులకు దీసిస్తుంటే దర్జాగా సగం కాలిన గనేష్ బీడీ చెవుల సందుల్నించి నలిపి ఎలిగించుకుంట, దాంతోని ముసిముసినవ్వుల కతలు చెప్తాంటే..

నారాయణ ఊహలు చెదరగొడ్తూ- "సైదులు సారూ.." సందిగ్ధంగా పిలుస్తా సూసిండు ముసలయ్య.

అటువంటి సూపుల్ని కరవు మూలంగా ఎన్నింటనో అలవోకగా చదివినోడు సైదులు. అందుకే తలకాయ ఊగిస్తూ-"బార్తమ్మ యాడికి పోయింది కండ్లపడ్డ లేదు?" ప్రశ్నించాడు సైదులు.

"అగో... గక్కడ" చెయ్యి బెట్టి సూపిండు.

చిన్న కల్లు ముంత పట్కొని దాంట్లో వేడి వేడి గట్క పోస్కొని, సత్తు గిలాసల నీల్లు పట్కొని వస్తున్నది. గూడ వంగిపోయి, కండ్లు మసక బారుతుంటే తెల్లజుట్టు మీదికి ఎగకట్ట ముసలి రుద్రమ్మ బార్తమ్మ వస్తున్నది. ఎన్కట వయసు మీదన్న బార్తమ్మ పొలంలకు దిగుతుంటే భద్రకాళి లెక్క వుండేది. నల్లటి ఎంటకలు బారుజడేసి బిర్రుగ రిబ్బను గట్టి, కాళ్లకు కడాలు బిగుతుగ పెట్కొని, చేతులకు ఎర్రగాజులు, కండ్లల్ల ఎర్ర జీరలు... మోదుగు పూలు నెత్తిల నెడ్తే

నడుస్తున్న అగ్నిశిఖ లెక్క వుండేది.

వెంకారెడ్డి తండ్రి పెత్తందారి కింద వున్న భూవుల్లో కూళ్లకు బోయిన రోజులల్ల కూల్లు గిట్టుబాటైత లేవని, చీకటి రాజ్యాపోల్లు సంధికొచ్చిన రోజులల్ల 'జొన్నకర్రల జెండాలు పట్టుకోని మా సెలకలు జులూస్ తీస్తయ్" అంటూ రెపరెపలాడిపోయిన దినాలవి, సైదులప్పటికి పుట్టలే! ఎండకు చెయ్యి నుదుటి కడ్డం పెట్టుకోని వంగిపోయి చూస్తుంటే పాత సీన్మల శబరి లెక్క గన్పించింది సైదులుకు. పట్నం నించి వచ్చిన టెలిగ్రాం జేబుల వుంది. ఆమెని చూడంగనె జేబుకు చెయ్యి వోయి, చురుక్కుమన్నది. అది ఆమెకే!

"నూకలు గట్లేమన్న వున్నయ్యా?" సైదులు గొంతులోని గురగుర బార్తమ్మ గుండెలో శూలంలా దిగింది.

"దీంతోని ఆఖరు సారూ..." కుండ చూపిస్తూ అంది. "సైదులు సారూ... నేనీడికి కాపరానికొచ్చిన రోజులల్ల వడ్లు మాకెర్కలే. పొద్దుగల్ల జొన్న ముద్ద, ఉప్పు పచ్చిమిరపకాయ గిన్నెల బెట్కోని ఒక గుడ్డల కట్టుకోని దొర పొలంలకు దిగితే బువ్వేలకు చెట్ల కింద అందరం కూసునేది. సుట్టు ఎందంక సూసినా కూరగాయల మడుల తోటలు. బావులల్ల గంగమ్మ తల్లి సల్లంగ నిద్ర దీస్తుండేది. కూలోల్ల బువ్వలకు కూర లేకుంటే నేనే తోట్లకు పోయి తమాట్లు, పచ్చిమిరపకాయలు, కోతిమీర పట్కొచ్చి, చెట్టు మీదన్న సింతకాయలు నాల్గు తెంపి మా కాడున్న ఉప్పు బెట్ట బండ మీద నూరుడూ, తలాయింత ఏస్కోవుడు. ఎండాకాలం రోజులల్ల శారు కావాల్నంటే పండు పండుతాన సింతపండు నానబెట్టి రసందీసి,



ఉల్లిగడ్డ మడిల్నించి గడ్డలు పెరక్కొచ్చి, బండ మీద నలగ్గట్టి, పచ్చిమిరపకాయలు పిసికి శారు చేస్తే సైదులు సారూ, సరగం కన్పించేది. అయ్యి బతుకులంటే! మేడలు గోరలే మిద్దెలు గోరలే, ఒక్క పిలగాడని ఊకె ఇశారించినంగానీ మల్ల పోరగాలు పుట్టలే. వాన్నే నల్గురై సంసారం బెంచిండని సంబ్రపడ్డం గానీ కాలం గింత గనం గరీబులను గంపకెత్తుతదన్కోలే. ఇంట ముంగిల పిల్లగాల్లు తలో పని చేస్కుంటరని, సల్లంగ బత్కుతరని అన్కున్నం" బార్తమ్మ గుండె చెరువైంది. ఒంట్ల వున్న నీరంత కళ్ళల్లోకొచ్చింది.

"బార్తమ్మా!!" సైదులు గొంతు మార్దవంగా, ప్రేమగా పలికింది. దగ్గరగా వచ్చి బుగ్గ మీద తట్టాడు.

ఆ దృశ్యాన్ని చూస్తున్నవాళ్లకు బిగ్గరగా ఏడ్వాలనిపించింది.

ముసలయ్య ముంతని తీస్కోని ఒళ్లో పెట్టుకున్నాడు బద్రంగ.

" "బార్తమ్మా, నీ కండ్లల్ల గా సెంసడు నీల్లే ఉన్నయి. పైలంగ కాపాడుకో. ఆటితోని ముందు ముందు శానా పనున్నది."

"ఇది నిజమా?" సైదులు మాటలకు వెంకారెడ్డి తలూపాడు నిజమే అని. సైదులు జేబులో టెలిగ్రాం తీసి వెంకారెడ్డి చేతిలో పెట్టాడు. అది నిన్నటిది. నిన్ననే అతను సంతకం చేసి ఇచ్చింది. కరవు పనులకు పట్నం పోయిన బార్తమ్మ కుటుంబం మొత్తం, ఉంటున్న ఇల్లు గోడ కూలి సమాధి అయిన విషయం, బిల్డింగ్ యజమాని రెడ్డి అడ్రస్‌పై కొట్టిన టెలిగ్రాంలో వుంది.

అతని మాటలకు చిత్రంగ నవ్వింది బార్తమ్మ. "మల్లెప్పుడవుపిస్తవు కొడకా!!"

"తెల్లార్తే...."సైదులు మాట పూర్తి కాకముందే, "అవు...ఈ కష్టకాలం తీరి తెల్లార్తే....." పూర్తి చేసింది.

పదకొండు గంటల ఎండ బండల్ని బద్దలు చేస్తోంది. అంతా లెగిసిపోయ్యారు. కుండని ఎత్తాడు ముసిలయ్య. దాన్నందుకుని తాను ముందు తాగింది బార్తమ్మ. అందులోని భావం అర్థం అయ్యి మంచి నీల్లు నోట్ల బోసిండు, మిగిలిన సగం ముసలయ్య తాగిండు.

000

ఊరు తెల్లారింది.

సైదులు గుండెలు పగిలిపోతున్నాయి. సైకిల్ తొక్కాలంటే విపరీతంగా శ్రమ పడుతున్నాడు. జేబులో టెలిగ్రాం బరువు కుంగదీస్తున్నది. ఊళ్లో కొచ్చింది సైకిల్.

ప్రతీ గుడిసెకూ తలుపులేసున్నయి. ఎక్కడా చడీసప్పుడు లేదు.

రచ్చ బండకేసి పోయిండు. ఊర్లె జనం అక్కడే వున్నరు. మరి చెట్టుకు చెరో పక్కా ఒరిగివున్నరు బార్తమ్మా, ముసలయ్యలు, వాల్ల పక్కన సంగటి ముంత.

"ఇది నిజమా?" సైదులు మాటలకు వెంకారెడ్డి తలూపాడు నిజమే అని.

సైదులు జేబులో టెలిగ్రాం తీసి వెంకారెడ్డి చేతిలో పెట్టాడు. అది నిన్నటిది. నిన్ననే అతను సంతకం చేసి ఇచ్చింది. కరవు పనులకు పట్నం పోయిన బార్తమ్మ కుటుంబం మొత్తం, ఉంటున్న ఇల్లు గోడ కూలి సమాధి అయిన విషయం, బిల్డింగ్ యజమాని రెడ్డి అడ్రస్‌పై కొట్టిన టెలిగ్రాంలో వుంది.

టెలిగ్రాం రాంగానే వెంకారెడ్డి అన్నడు, యిద్దర్నీ కూర్చోబెట్టి చిన్నగా సంజాయించి విషయం చెప్తామని.

కానీ తెల్లారేవరకు ఈ విషాదాన్ని దేముడు తనకిచ్చిన టెలిగ్రామని సైదులు ఊహించలేదు!